క్లుప్తంగా

ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు



జగ్గయ్య పేట అర్బన్/నంది గామ టౌన్: ఉగాది ప ర్వ దినాన్ని జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గ ప్రజలు ఆనందంగా జరుపుకోవాలంటూ ఎమ్మెల్యేలు సామినేని ఉదయభాను, డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో అందరికీ మేలు జరగాలని ఆకాంక్షించారు.

ముస్లిం మహిళలకు చీరల పంపిణీ



చిల్లకల్లు(జగ్గయ్యపేట): రంజాన్ పండుగ సందర్భంగా చిల్లకల్లు రెహమత్‌నగర్‌లోని 100 మంది నిరుపేదల ముస్లిం మహిళలకు జగ్గయ్యపేట ఆవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం చీరలు, సేమియా ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ గౌరవాధ్యక్షుడు ఖాశీం సైదా మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదన్నారు. నిరుపేదలకు ఏటా ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహకారం అందిస్తున్నామని వివరించారు. ముస్లిం మైనార్టీ పట్టణ అధ్యక్షుడు మొమిద్దీన్, నాయకులు రస్ హుసేన్, బాల సైదా, మూసా ట్రస్ట్ అధ్యక్షుడు నజీర్ మీరా, మతపెద్దలు లాల్‌జాన్, గౌస్, సుభానీ తదితరులు పాల్గొన్నారు.

త్యాగాలకు ప్రతీక రంజాన్ పండుగ



కంచికచర్ల : స్థానిక వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం వద్ద ఆపార్టీ పట్టణ కన్వీనర్ వేమా సురేష్‌బాబు ముస్లిం సోదరులకు సోమవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ హాజరై ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ త్యాగాలకు ప్రతీక అని కొనియాడారు. ముస్లిం సోదరులు మాట్లాడుతూ తమకు నాలుగుశాతం రిజర్వేషన్లు కల్పించిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. స్థానిక ముస్లీం బజార్‌లో పార్టీ సీనియర్ నాయకులు, దీక్షా కళాశాల కరస్పాండెంట్ షేక్ రజీం ముస్లీం సోదరులకు ఇఫ్తార్‌విందు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వేమా రోజారమణి, మాడుగుల మధుబాబు, షేక్ రజీం, ఏఎంసీ వైస్‌చైర్మన్ మాడుగుల శంకర్, నాయకులు అనుమాల వాసు, షేక్ షఫాతుల్లా, లగడపాటి నాగేశ్వరరావు, యర్రంశెట్టి బాలయ్య, దాదె బుచ్చిబాబు, పొన్నపల్లి శ్రీనివాసరావు, బడేటి మల్లి, గ్రంధి ఆదిత్య, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

పన్ను చెల్లింపుపై ఐదుశాతం రాయితీ

నందిగామ: పురపాలక సంఘ పరిధిలో 2024–25 మొదటి, రెండో ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తిపన్నును వన్ టైం పద్ధతిలో చెల్లించేవారికి ఐదుశాతం రాయితీ సదుపాయం కల్పిస్తున్నట్లు నందిగామ మున్సిపల్ కమిషనర్ కె.హేమమాలిని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పన్ను చెల్లింపుదారులు ప్రతిరోజూ ఉదయం తొమ్మిది నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు మున్సిపల్ కార్యాలయంలోని పురసేవ కౌంటర్‌లో పన్నులు చెల్లించవచ్చన్నారు. ఈనెల 30వ తేదీలోగా చెల్లింపులు చేసేవారికి ఈ రాయితీ సదుపాయం వర్తిస్తుందన్నా రు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

ఓట్ల రాజకీయాలు చేయలేదు

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: ప్రజలకు మంచిచేసే రాజకీయాలు చేశాను తప్ప గత పాలకుల మాదిరిగా తానెప్పుడూ ఓట్ల రాజకీయాలు చేయలేదని నందిగామ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. పట్టణంలోని పాత బస్టాండ్, అశోక్‌నగర్ తదితర ప్రాంతాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న ఎన్నికలలో సైతం అండగా నిలిచి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను మరోసారి గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తమఇంటికి వచ్చిన ఎమ్మెల్యే జగన్‌మోహనరావుకు పాతబస్టాండ్, అశోక్‌నగర్ ప్రాంతాల ప్రజలు ఘన స్వాగతం పలికారు.

మురుగు సమస్య పరిష్కారం..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు మాట్లాడుతూ నందిగామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేశానని తెలిపారు. ఈ ఐదేళ్లలో నందిగామ ఏస్థాయిలో అభివృద్ధి చెందిందో గమనించాలని ప్రజలను కోరారు. గత నందిగామను ప్రస్తుత నందిగామ అభివృద్ధిని బేరీజు వేసుకుని మంచి చేసిన వారికి మద్దతు పలకాలని కోరారు. నందిగామ పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రాధాన్యతాక్రమంలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ము ఖ్యంగా పాతబస్టాండ్ ప్రాంతంలో చిన్నపాటి వర్షానికే మురుగు, వర్షపునీరు రహదారిపై నిలిచేదన్నారు. తమ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో పాతబస్టాండ్‌లో నెలకొన్న ఏళ్లనాటి సమస్య పరిష్కారంకోసం డ్రెయిన్లు నిర్మించామని వివరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు మంచి జరుగుతుందని ఆయన చెప్పారు. నందిగామను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తనకు మరోసారి అవకాశమివ్వాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, కౌన్సిల్ సభ్యులు షేక్ ఖాలిక్, తాసూరి రాము, వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి చల్లా బ్రహ్మేశ్వరరావు, నాయకులు గుడివాడ సాంబశివరావు, పాములపాటి రమేష్, చిరుమామిళ్ల చైతన్యకుమార్, రామినేని నరసింహారావు, షేక్ జాఫర్, షేక్ మున్నా, పాకాలపాటి కిరణ్, ఓర్సు జ్వాలా, బండారు శేషు, వడ్డెల్లి శ్రీను, పరిశ మల్లికార్జునరావు, షేక్ యాకుబ్ అలీ, రాచూరి సీతారాం, నెలకుదిటి శివనాగేశ్వరరావు, పిల్లి జయరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నందిగామలోని పాతబస్టాండ్ ప్రాంతంలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు చేతిలో చేయివేసి అప్యాయంగా మాట్లాడుతున్న ముస్లింసోదరుడు

వైఎస్సార్ సీపీలో పది కుటుంబాలు చేరిక

నవాబుపేట(పెనుగంచిప్రోలు): పేద, బడుగు, బలహీన వర్గాలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని నవాబుపేట బీసీ కాలనీకి చెందిన వేముల తిరుపతిరావు, వేముల ప్రేమ్‌కుమార్, కుంచపు గోపి, ఎస్సీ కాలనీకి చెందిన జక్కి పుల్లయ్య, కలక జోజి తదితరులు టీడీపీని వీడి సోమవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి విప్ ఉదయభాను పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనకు మెచ్చి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెడ్‌క్యాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్, సర్పంచి గొర్రెముచ్చు మేరీ, ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, మండల పార్టీ అధ్యక్షులు కనకపూడి భాస్కరరావు, డీసీఎంఎస్ డైరక్టర్ గింజుపల్లి రవికుమార్, జగ్గయ్యపేట మున్సిపల్ మాజీ చైర్మన్ ఇంటూరి చిన్నా, వైస్ ఎంపీపీలు కనగాల శ్రీనివాసరావు, గుంటుపల్లి వాసు, సచివాలయాల మండల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, గ్రామ నాయకులు గింజుపల్లి శ్రీనివాసరావు, మధు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట మండలం అన్నవరంలో..

అన్నవరం(జగ్గయ్యపేట): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రోజు రోజుకు వలసలు పెరుగుతున్నాయని మండల ఎస్టీ సెల్ కన్వీనర్ బద్యా నాయక్ పేర్కొన్నారు. గ్రామానికి చెందిన బాణావత్ సత్యనారాయణ, దాసు, కొండలు, సైదులు, గోపాలరావు కుటుంబాలు టీడీపీని వీడి సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వారికి బద్యానాయక్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మీగడ వెంకటేశ్వర్లు, నాయకులు శ్యామల, బాల్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న విప్ సామినేని ఉదయభాను



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బద్యానాయక్

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామాలు

నందిగామ: నందిగామ మండలం జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన వలంటీర్లు తమ విధులకు సోమవారం రాజీనామా చేశారు. మండలంలోని కొణతమాత్మకూరుకు చెందిన తొమ్మిది మంది వలంటీర్లు, దాములూరులో ఏడుగురు, మాగల్లుకి చెందిన ఇద్దరు వలంటీర్లు కలిపి మొత్తం 18మంది వారి రాజీనామా పత్రాలను ఎంపీడీవో ఎం.విశ్వనాథ్‌కు అందజేశారు. ఈసందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ జీతం కోసం కాకుండా ప్రజాసేవ కోసం ఉద్యోగం చేస్తున్న తమపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడంతో బాధించి తమ విధులకు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

వత్సవాయి మండలంలో...

పోలంపల్లి(వత్సవాయి) : మండలంలోని పోలంపల్లికి చెందిన 20 మంది వలంటీర్లు తమ విధులకు రాజీనామా చేశారు. ఈమేరకు ఎంపీడీవో టీసీకేజే భరత్‌రాజ్‌కు సోమవారం తమ రాజీనామాపత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ విధులలో ఎటువంటి వివాదాలు తావులేకుండా పార్టీ, కులం, మతం అంటూ బేధాలు లేకుండా అందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తున్న తమను ప్రతిపక్షాలు కించపరచడం బాధకరమన్నారు. ప్రతిపక్షాల తీరును నిరసిస్తూ తమ విధులకు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

గౌరవరంలో 24మంది రాజీనామా..

చిల్లకల్లు(జగ్గయ్యపేట): మండలంలోని గౌరవరం గ్రామానికి చెందిన 24మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. ఈమేరకు తమ రాజీనామాలను ఎంపీడీవో ఎంపీడీవో రమేష్‌బాబుకు అందజేశారు. ఈసందర్భంగా పలువురు వలంటీర్లు మాట్లాడుతూ వలంటీర్ వ్యవస్థపై టీడీపీ చేస్తున్న దుర్మార్గపు చర్యలకు నిరసనగా తాము రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.



ఎంపీడీవో విశ్వనాథ్‌కు రాజీనామా పత్రాలు అందజేస్తున్న ఆయా గ్రామాల వలంటీర్లు



రాజీనామా చేసిన పోలంపల్లి వలంటీర్లు



రాజీనామాపత్రాలు అందిస్తున్న గౌరవరం వలంటీర్లు

బాధిత కుటుంబానికి ఉదయభాను పరామర్శ



కొణకంచి(పెనుగంచిప్రోలు): గతనెల 31న అమెరికాలోని పోర్ట్‌లాండ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కొణకంచికి చెందిన తల్లికూతుళ్లు కమతం గీతాంజలి, హానిక కుటుంబసభ్యులను ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను సోమవారం పరామర్శించారు. ఈ ప్రమాదంలో గాయాలతో బయటపడిన గీతాంజలి భర్త నరేష్‌ను ఉదయభాను కలిసి మాట్లాడారు. ప్రమాదవివరాలను అడిగితెలుసుకున్నారు. గీతాంజలి, హానిక మృతిపట్ల తీవ్రసంతాపాన్ని వ్యక్తంచేసిన నరేష్ కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నరేష్‌ను పరామర్శించినవారిలో నెడ్‌క్యాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్, సర్పంచి గోనెల దేవి, వైస్ ఎంపీపీ కనగాల శ్రీనివాసరావు, ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, మండల పార్టీ అధ్యక్షులు కనకపూడి భాస్కరరావు, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు వూట్ల నాగేశ్వరరావు ఉన్నారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన గీతాంజలి, హానిక మృతదేహాలు బుధవారం గ్రామానికి చేరుకుంటాయని వారి కుటుంబసభ్యులు తెలిపారు.

జగనన్న మళ్లీ సీఎం కావాలి

ఎమ్మెల్సీ అరుణకుమార్

కంచికచర్ల : పేదల బతుకులు మరింత బాగుండాలంటే వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ తిరిగి అధికారంలోకి రావాలని, జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. మండలంలోని శౌరి అమరవరం, వేములపల్లి, కంచికచర్ల, పరిటాల గ్రామాల్లో సోమవారం ఆయన పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ అరుణకుమార్ మాట్లాడుతూ ఈ ఎన్నికలు పేదల సంక్షేమం, అభివృద్ధిని కోరుకునే జగనన్న పార్టీకి, పెత్తందారులకు కొమ్ముకాసే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి మధ్య జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలోని ప్రజలంతా సీఎం జగనన్న వైపే ఉన్నారన్నారు. నందిగామను అభివృద్ధిపథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు విజయానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో శౌరీ అమరవరం, వేములపల్లి, కంచికచర్ల, పరిటాల సర్పంచులు కోదాటి సీతారాం, ఉయ్యూరు అనుమాయమ్మ, వేల్పుల సునీత, యద్దనపూడి ఆనంద జ్యోత్స్న, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు నన్నపనేని నరసింహారావు, వేమా సురేష్‌బాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ మాడుగుల శంకర్, ఎంపీటీసీ సభ్యులు మాడుగుల మధుబాబు, వేమా రోజా రమణి, గుగులోతు ఇందిర, కర్ల మాధవి, నాయకులు చింతా రవీంద్రనాథ్, మార్త శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, మల్లారెడ్డి, అమర్లపూడి యోహాన్, షేక్ రజీమ్, మంగినేని శ్రీనివాసరావు, చందు, మేడిద బాబూరావు పాల్గొన్నారు.



ఎస్.అమరవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్

లారీడ్రైవర్ అదృశ్యంపై కేసు నమోదు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ):లారీ డ్రైవర్ అదృశ్యమైన ఘటనపై కొత్తపేట పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. అంబాపురం పంచాయతీ పరిధిలో షేక్ ఖాదర్‌బాషా, సాబీర దంపతులు నివాసం ఉంటున్నారు. ఖాదర్ బాషా లారీడ్రైవర్‌గా పని చేస్తుంటాడు. ఈనెల 2వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో బాషా నమాజుకు వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లారు. సాయంత్రం అయినా తిరిగి ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల వెతికినా ప్రయోజనం లేకపోయింది. దీంతో భార్య పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

నందిగామ ఆర్‌డీఓ రవీంద్రరావు

నందిగామ: ఎన్నికలు పూర్తయ్యేంతవరకు ఎవరికి కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వర్తించాలని నందిగామ ఆర్డీవో, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.రవీంద్రరావు ఆదేశించారు. పట్టణంలోని కేవీఆర్ కళాశాల ఆవరణలో సోమవారం సెక్టార్, రూట్ అధికారులకు ఎన్నికల విధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్‌డీఓ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఈవీఎంల వినియోగం, మాక్ పోలింగ్, పీవో డైరీ తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రూట్ అధికారులు ఆయా విధుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు వారి విధులపై అవగాహన కల్పించారు. ఎన్నికలు సజావుగా పూర్తయ్యేందుకు సిబ్బంది అంతా సక్రమంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. సమావేశంలో నందిగామ, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు తహసిల్దార్లు వై.సరస్వతి, వి.సుస్వాగతం, కె.రాజాకిషోర్, జి.మురళీధర్, మున్సిపల్ కమిషనర్ హేమమాలిని, నియోజకవర్గ పరిధిలోని సెక్టార్, రూట్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నందిగామ ఆర్‌డీఓ రవీంద్రరావు

సిమెంట్ లారీ బోల్తా

గౌరవరం(జగ్గయ్యపేట): సిమెంట్ లారీ జాతీయ రహదారిపై నుంచి అదుపుతప్పి బోల్తాపడిన ఘటన గౌరవరం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే మండల సమీపంలోని అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారం నుంచి సిమెంట్ లోడుతో చెన్నైకి బయలుదేరిన లారీ, గ్రామంలోని జాతీయ రహదారి వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి హైవే నుంచి సర్వీస్ రోడ్డులోకి పల్టీ కొట్టింది. ఈఘటనలో డ్రైవర్ దాసరి శివనారాయణకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు డ్రైవర్‌ను 108 వాహనం ద్వారా ఆస్పత్రికి తరలించారు. సర్వీస్ రోడ్డుపై లారీ పడిన సమయంలో రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. చిల్లకల్లు ఎస్‌ఐ సతీష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.



నేడు ఆలయాల్లో ఉగాది వేడుకలు

జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి, వేదాద్రి గ్రామాల్లో వేంచేసియున్న వాల్మీకోద్భవ వెంకటేశ్వరస్వామి, యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాల్లో మంగళవారం ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఈవోలు సాంబశివరావు, హేమలతాదేవి సోమవారం తెలిపారు. క్రోధి నామ సంవత్సరం పండుగ సందర్భంగా ఆలయ అర్చకులతో పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్నట్లు వివరించారు. భక్తులు పాల్గొనాలని వారు కోరారు.

వీఆర్వోలతో సమీక్ష

జుజ్జూరు(వీరులపాడు): వీఆర్వోలు గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలని తహసీల్దార్ రాజాకిషోర్ ఆదేశించారు. జుజ్జూరులోని తన కార్యాలయంలో సోమవారం ఆయన మండలంలోని వీఆర్వోలతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ రాజాకిషోర్ మాట్లాడుతూ ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు.నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద వసతుల కల్పనపై దృష్టి సారించాలని సూచించారు.

నేడు ఉగాది పురస్కారాల ప్రదానం

పెనుగంచిప్రోలు: ఉగాది పర్వదినం సందర్భంగా గ్రామంలో వేంచేసియున్న శ్రీతిరుపతమ్మవారి ఆలయంలో మంగళవారం ఉదయం గం.10.30 నిముషాలకు పంచాంగ శ్రవణం ఉంటుందని ఆలయ ఈవో కె.రమేష్‌నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు వివరించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు.

అలజడులు సృష్టించాలని యత్నిస్తే కఠిన చర్యలు

వీరులపాడు: ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో అలజడులు సృష్టించాలని యతిస్తే సహించేది లేదని ఎస్‌ఐ మహాలక్ష్మణుడు హెచ్చరించారు. మండలంలోని చౌటపల్లి గ్రామ సచివాలయం వద్ద సోమవారం రాత్రి ఆయన గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతిఒక్కరు సహకరించాలన్నారు. ఓటర్లకు అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ముఖ్యంగా రాజకీయ పార్టీల నాయకులు డబ్బు, మద్యం, తదితరాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని గ్రామస్తులను కోరారు.

పాఠశాలల్లో ముందస్తు ఉగాది వేడుకలు



గండ్రాయిలో వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, టీచర్లు



ఉగాది వేడుకల్లో పాల్గొన్న విమలాభాను, సుధారాణి, విద్యార్థులు

గండ్రాయి(జగ్గయ్యపేట): గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమ వారం ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో సందడి చేశారు. ఉగాది పచ్చిడి చేసి అందరికీ పంచిపెట్టారు. ప్రధానోపాధ్యాయుడు నేలవెల్లి రమేష్ బాబు మాట్లాడుతూ తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బారావు, జ్యోతికుమారి, రమాదేవి, పద్మావతి, ముక్తేశ్వరరావు పాల్గొన్నారు.

విజ్ఞాన్ హైస్కూల్‌లో...

జగ్గయ్యపేట అర్బన్: స్థానిక విజ్ఞాన్ హైస్కూల్‌లో ముందస్తు ఉగాది వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన విమలాభాను ఫౌండేషన్ చైర్‌పర్సన్ సామినేని విమలాభాను మాట్లాడుతూ అమ్మ నేర్పిన కమ్మనైన తెలుగును, సంస్కృతి సంప్రదాయాలను ఆచరిస్తూ భవిష్యత్ తరాలకు అందించాలని విద్యార్థులకు సూచించారు. విజ్ఞాన్ విద్యాసంస్థల డైరెక్టర్ తన్నీరు సుధారాణి, విశ్వభారతి కళాశాల ప్రిన్సిపాల్ కేటీ పద్మ పాల్గొన్నారు.